# జీవనసవ్వడులు

### పంజాల జగన్నాథం

"అమ్మా నువ్వు ఎల్లిపాయె కారం, నూనెతోటి వేడన్నం పెట్టితే ఎంతో కమ్మగుంట దేందే..!" అని మావాడు వంట గదిలో వాళ్లమ్మతోటి అంటుంటే నవ్వొచ్చింది. అమ్మ భోజనం రుచి ఏంటో వాడికిప్పుడు తెలుస్తోంది. అప్పుడే పిల్లలొచ్చి వారం రోజులు అయిపోయాయి. ఈ వారం రోజులు పిల్లల ఫ్రెండ్స్ రాకపోకలతో ఇల్లంతా సందడిగా ఉండె! కుదురుగా ఇంట్లో గడిపిన క్షణాలే తక్కువ. ఉన్నా టి.వి.లోనే తలదూర్చేవారు. గడిచిన వారం రోజులు ఫ్రెండ్స్.. చుట్టాలు.. సినిమాలతోటి జాలిగా గడిపారు. వాళ్ల అమ్మ పిల్లలకు ఇష్టమైన వంటలు నాన్‌వెజ్, బిర్యాని, సేమియా, జామూన్‌లు, పల్లిపట్టీలు, కరిజెలు, పూస, పకోడి రోజుకో తీరుగ చేసి పెట్టింది. మా అబ్బాయైతే మెస్ తిండితో మొహం వాచిపోయి వాళ్ల అమ్మ వంటల్ని ఆవురావురుమని తినేవాడు.

స్టూడెంటు లైఫ్‌లో ఫ్రెండ్స్‌తో ఎంత తిరిగేవాడో కంపెనీలో ఇంజనీరుగా జాయినయ్యాక ఇంటిపట్టు అంత కుదురుగా ఉండడం అలవాటు చేసుకున్నాడు. అమ్మాయి ఫ్రెండ్సే ఎక్కువగా ఇంటికి వచ్చేవారు. అబ్బాయి కుర్చీకి అతుక్కుపోయి టి.వి.కి కళ్లప్పగించే వాడు. స్పోర్ట్స్ చానెలే వాడి లోకం. క్రికెట్ అంటే పడి చస్తాడు. క్రికెట్ చూస్తూ ఉంటే తిండి తిప్పలు అన్నీ మరచిపోతాడు. లిటిల్ మాస్టర్ సచిన్ అంటే పిచ్చి అభిమానం. అంతా ధోని హవా నడుస్తోంది. ఓ కవి అన్నట్టు 'కవిత్వంలోని నాని.. క్రికెట్‌లో ధోని' ఆ మాదిరి యూత్ నోళ్లలో 'ధోని' పేరు మారుమోగు తోంది.

వరల్డ్ కప్. ఇండియా టీమ్‌కు ధోనీ కాప్టెన్సీ. టీవీలలో కోట్లాది ప్రజలు మ్యాచ్‌ను ఉత్కంఠతో చూస్తున్నారు. ఇండియా, పాకిస్థాన్ మధ్య నడుస్తోంది. ఈ దేశాల మధ్య మ్యాచ్ అంటేనే అదో టెన్షన్. నువ్వా.. నేనా? అన్నట్టుంది. ఉద్విగ్న క్షణాలు. అనూహ్యమైన క్లయిమాక్స్. ఇండియా గెలుపు. అదో మిరాకిల్. కేరింతల మయం. సడన్‌గా ఎక్కడినుంచి వచ్చిందో మా అమ్మాయి రిమోట్ తీసుకుని చప్పున చానెల్ మార్చింది. అమ్మాయికేమో 'ఆట', 'డ్యాన్స్' లాంటి ప్రోగ్రామ్స్ ఇష్టం.

"ఎందుకు స్పోర్ట్స్ చానెల్ మార్చినవ్?" మా అబ్బాయి సీరియస్ అయిపోయిండు చెల్లె పట్ల. ఆమె లైట్‌గ తీసుకుంది.

"ఎప్పుడూ క్రికెట్టేనా!"

టీవీ విషయంలో తరచూ ఇద్దరూ గొడవ పడే వాళ్లు. వాడు రిమోట్ లాక్కుని మళ్లీ క్రికెట్ చానెల్ పెట్టుకున్నాడు. వీడు మొండోడు అని అమ్మాయే రాజీ పడేది. సెలవలకు ఇంటికి వచ్చినప్పటి నుంచీ చూస్తున్నా. అమ్మాయి కోసం చిన్ననాటి స్నేహితు రాండ్రు ఒకటే రాక. గంటల కొద్దీ ముచ్చట్లు. జోకులు.. నవ్వులు.. కేరింతలు. మధ్య మధ్యలో ఆమెకు ఫోన్ కాల్స్, ఎస్సెమ్మెస్‌లు. అమ్మాయి చెవి దగ్గర సెల్ పెట్టు కుని కాలుగాలిన పిల్లిలా ఒకటే పచార్లు చేసేది. చెవి దగ్గర మరో పెద్ద చెవి అతికినట్టు ఉండేది మొబైల్.

సెలవులకు వచ్చారు కదా అని ఏ పని కూడా వాళ్లకు చెప్పకపోయేది. నాకు ఆఫీసు పనితోటి తీరిక ఉండకపోయేది. ఆఫీసు వాళ్లో.. ఫ్రెండ్స్ ఎవరో ఒకరు ఇంటికి వస్తూ ఉండేవాళ్లు. సాహితీమిత్రులయితే చర్చలతోటే గడిచిపోయేది. పిల్లలతోటి సరదాగా గడిపిన క్షణాలు తక్కువే. పిల్లలు ఇంటికచ్చి అప్పుడే వారం రోజుల సెలవులు గడిచిపోయాయి. వాళ్లు నిన్న మొన్ననే వచ్చినట్టనిపిస్తోంది.

❖ ❖ ❖

అబ్బాయి బీటెక్ మెకానికల్ పూర్తిచేశాడు. మెకానికల్‌కు సంబంధించిన ఆటోకాడ్, కాడియా, హెచ్‌విఎసి మొదలైన ప్యాకేజెస్ సిటీలో నేర్చుకున్నాడు. నెట్ ద్వారా కంపెనీలకు రెజ్యూమ్‌లు పంపిస్తూ జాబ్ అన్వేషణ సాగిస్తున్నాడు. ఇంటర్వ్యూలు, హెచ్.ఆర్.లు అటెండ్ అవుతున్నాడు. సిటీలోని బాలానగర్‌లో మెగా ఇంజనీరింగ్ కంపెనీలో 'డిజైన్ ఇంజనీరు'గా ఉద్యోగం దొరికంది.

"నాన్నా ఏం చేయమంటవ్? ఇది చిన్న కంపెనీ" అడిగాడు మా అబ్బాయి.

"బాబూ ఫస్ట్ యూ హావ్ టు గెట్ ఎక్స్‌పీరియన్స్..!" జాయిన్ కమ్మని సలహా ఇచ్చాను. ఓ పక్క జాబ్ చేస్తూనే మరోపక్క పెద్ద కంపెనీలో

ఎంట్రీ కొరకు ప్రయత్నం మానలేదు. పోటీ ప్రపంచం! రిటన్ టెస్టులు, గ్రూప్ డిస్కషన్స్, హెచ్ఆర్‌లు... ఆఫ్ ద క్యాంపస్ మంచి కంపెనీలల్లో జాబ్ సంపాదించడం కష్టతరమే! ఎక్స్‌పీరియన్స్ అంటారు. విసిగిపోకుండా మా అబ్బాయి భట్టివిక్రమార్కునిలా తన ప్రయత్న పరంపర సాగుతూనే ఉంది.

ఓ రోజు అకస్మాత్తుగా వాడి నుంచి ఫోను. "నాన్నా 'ఎవినీయాన్' అనే మల్టీనేషనల్ కంపెనీలో అపాయింట్‌మెంట్ వచ్చింది" అని సంతోషంగ చెప్పాడు.

"వెరీ హాపీ..! కంగ్రాట్స్..! హియర్ ఆన్‌వార్డ్స్ కాన్‌సెంట్రేట్ ఆన్ యువర్ కెరీర్! ప్రూవ్ యువర్‌సెల్ఫ్" ప్రోత్సహించాను. మెకానికల్‌లో వాడి ప్రయత్నాలు చూసి మొదట్లో విసిగిపోయాను.

"అరే నానా అంతా సాఫ్ట్‌వేర్ సైడ్ మారుతున్నారు. ఆ ఫీల్డుకు ఉజ్వల భవిష్యత్ ఉందని పేపర్లు హోరుమంటున్నాయి. గాలివాటంగా మారడం లోకరీతి! వై డోంట్ యు టర్న్ టు సాఫ్ట్‌వేర్ సైడ్?" అని సలహా ఇచ్చాను.

"నో డాడ్ ఐ కాంట్ చేంజ్! ఐ లర్న్‌డ్ ఆటోకాడ్, కాడియా ఎక్స్‌ట్రా విచ్ ఆర్ లేటెస్టు ప్యాకేజెస్ రిలేటెడ్ టు మెకానికల్! దె హావ్ బ్రయిట్ ఫ్యూచర్" అని నా సలహా పక్కకు పెట్టాడు.

"ఓకే నీ ఇష్టం" అని ఊర్కొన్నాను.

ఔను అంతకంటే ఏం చేస్తాం. ఫీల్డ్‌లో ఉన్న వాళ్లకే బాగా తెలుస్తుందని సరిపెట్టుకున్నాను. ఈ మధ్య నా వైఖరి మార్చుకున్నాను. పిల్లల ఇష్టా ఇష్టాలకు భిన్నంగా ఏదీ చేయడంలేదు. చిన్న పిల్లలపుడు వాళ్ల మీద క్రమశిక్షణ పేరుతో కఠోర నియమాలు అమలు పరిచాను. నా శ్రీమతి మీద, పిల్లల మీద నా పద్ధతులను, అభిప్రాయాలను బలవంతంగా రుద్దాను.

ఇప్పుడు పిల్లలు పెద్దవాళ్లయ్యారు. పరిస్థితులు, పద్ధతులు మారాయి. వాళ్ల మనోభావాలకు అనుగుణంగా ఆలోచించడం మొదలుపెట్టాను. వాళ్లను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాను. జనరేషన్ గ్యాప్ వల్ల ఆలోచనా విధానంలో వ్యత్యాసం. రాజీ ధోరణి అలవర్చుకున్నాను.

మనస్సు గడిచిన రోజుల్లోకి జారిపోతోంది. గత జ్ఞాపకాల శకలాలు కళ్లల్లో కదులుతున్నాయి. మధుర స్మృతులు మస్తిష్కాన్ని కుదిపేస్తున్నాయి. అవి కాలేజి చదువుతున్న రోజులు. ఓ సుందర స్వప్నం. ఓ ఈస్టమన్ కలర్ ప్రపంచం. ర్యాగింగ్‌లు.. చిలిపి చేష్టలు.. సినిమాలు.. షికార్లు.. ముఠా తగాదాలు.. లెక్చరర్ల మందలింపులు.. హితబోధలు.. హాస్టల్లో క్యూలో స్నానాలు.. మెస్‌లో భోజనాలు.. ప్లేటు, సీటు కొరకు పరుగులు.. వద్దన వాళ్లతో స్నేహం.. చికెన్ ముక్క లాభం!

పికినిక్‌లు.. ఎడ్యుకేషన్ టూర్‌లు.. ఇండస్ట్రీ విజిట్‌లు.. ఎగ్జామ్స్.. రేయింబవళ్లు చదువులు.. బెడ్డింగ్, ట్రంక్ సర్దుకుని హాస్టల్‌కు, కాలేజికి వీడ్కోలు. జ్ఞాపకాలు గుండెల్ని తడిమాయి.కనురెప్పల మాటున కన్నీళ్లు ఉబికాయి.

వీడ్కోలు సమయంలో స్నేహితుడు అన్న మాటలు 'స్నేహ కెరటాల తీరం నుంచి కొత్త ప్రస్థానానికి సాదరంగా సాగనంపేటి వీడ్కోలు! అతి ఆత్మీయ అనుబంధాల జ్ఞాపిక! గూడు కట్టుకున్న ఉద్వేగాల నేపథ్యం. ఉన్న కొద్ది సంవత్సరాలలో పెనవేసుకున్న స్నేహబంధం! గుర్తుకొచ్చి ఎదను కల్లోల పరుస్తున్నాయి.

## ఉగాది మధువు చిలికింది

కోరికతో
మామిడమ్మ
కొత్త రెమ్మ తొడిగింది
కొమ్మలతో
రెమ్మలతో
పూత వెల్లివిరిసింది
కోకోయని
కోయిలమ్మ
కొత్త పాట పాడింది
షడ్రుచులు
చేతబట్టి
ఉగాది లక్ష్మి వచ్చింది
కొత్త ఆశ
తాయిలాలు
తాను వెంట తెచ్చింది
ఆనందం
ఎగిసింది
నేల నింగి కలిసింది
పల్లె పులకరించింది
ఉగాది మధువు చిలికింది

–బద్ది నాగేశ్వరరావు

దీర్ఘంగా నిట్టూర్చాను.

పిల్లలు సిటీకి బయలుదేరుతున్నారు. అమ్మాయి హైదరాబాదులో బీటెక్ ఫస్టియర్‌లో జాయినయింది. ఆమె ఎప్పుడూ ఊరు వదలి వెళ్లలేదు. అమ్మాయి సిటీకి వెళుతుంటే ఆందోళనగా ఉంది. సిటీ అంటేనే భయంగా ఉంది.

భిన్నత్వంలో ఏకత్వంగా శాంతి భద్రతలతో, సౌభాతృత్వంతో వెలసిన భాగ్యనగరం నేడు బాంబ్ బ్లాస్టింగ్‌లు.. మర్డర్లు.. రాబింగ్‌లు.. రాగింగ్‌లు.. రేపింగ్‌లు.. ఈవ్ టీజింగ్‌లు.. కిడ్నాప్‌లు.. సెక్స్‌హెరాస్‌మెంట్లు.. కమ్యూనల్ రైట్స్ పెచ్చరిల్లాయి.

అమ్మాయి సిటీలో ఎట్లా మసలుకుంటుందోనన్న దిగులు పట్టుకుంది.

దసరా తర్వాత అబ్బాయి మల్టీనేషనల్ కంపెనీలో డిజైన్ ఇంజనీరుగా చేరాడు. హాస్టల్లో ఉంటున్నాడు. వాడు ఓసారి ఫోన్‌చేసి 'నాన్నా.. ఉద్యోగరీత్యా రకరకాల మనుషుల్ని కలుస్తున్నాను. భిన్న భాషలు.. విభిన్న సంస్కృతులు.. సంప్రదాయాలు.. విచిత్ర మనస్తత్వాలు.. భిన్న భావాలు.. అభిప్రాయాలు.. స్వార్థం.. ద్వేషం. జీవితం, మనుషులు అర్థమవుతున్న కొద్దీ ఇదా సమాజం అని అనిపిస్తోంది.

నీ హితబోధ ఆంతర్యం ఇప్పుడిప్పుడే బోధపడుతోంది. మెట్టుమెట్టుకి ఎక్కి సమాజంలో నీకంటూ ఓ స్థానాన్ని, ఓ ఇమేజిని ఏర్పరచుకోటానికి ఎంత కష్టపడ్డావో ఊహించుకోగలుగుతున్నాను. నీ జీవన విధానమే నాకు ఆదర్శప్రాయం నాన్నా!" అంటూ ఓ చిన్నపాటి ఉపోద్ఘాతమే ఇచ్చాడు.

క్యాంపస్ సెలక్షన్ మిస్సయ్యాక మావాడిలో పట్టుదల పెరిగింది. ఏదో సాధించాలన్న తపన.. ఉద్వేగం.. ఆ లక్ష్యాన్ని, ఆ గమ్యాన్ని చేరుకోవడానికి వివిధ

## జ్వాలాదీపం

వెన్నెల వెచ్చగా తాకితే
కరిగిపోయే వెన్నముద్దే కాదు
హృదయం-!
బాధల అగ్నిగోళం బ్రద్దలైతే
అదే హృదయం
జ్వాలా జ్వలిత దీపం!!

## లోకం తీరు

బతికినంత కాలం
సూటిపోటి మాటలతో
చంపేస్తారు!
మరణించిన తర్వాత
సానుభూతి వాక్యాలలో
ముంచేస్తారు!!

## దోపిడి

పల్లెటూరు-
పచ్చగడ్డి పరకలు తిని
పవిత్రమైన పాలిస్తున్న గంగి ఆవు!
పట్టణం-
పవిత్రమైన పాలు త్రాగి
పెత్తనం చెలాయిస్తున్న పెద్దమనిషి!!

-సి. కామేశ్వరరావు

## యాంకర్

చచ్చీ చెడీ
ప్రేమించి పెళ్ళిచేసుకోగానే
పెళ్ళిమండపంలోనే
అంది టి.వి. యాంకర్
'యువర్ టైంస్టార్ట్స్ నౌ!' అని

## విచిత్రం

అన్యోన్య దాంపత్యం
ఎంత విచిత్రం!
పగలెంత పోట్లాడుకున్నా
చీకటిపడగానే
సంధిచేసుకుంటారు

## మనిషి మారాడా?

మారుతిలోంచి
మనిషి పుట్టాడు
అయినా మారాడా?
మారుతిలోనే
ప్రయాణం చేస్తున్నాడు!

- చిమ్మపూడి

కంపెనీలకు రెజ్యూమ్స్ పంపిస్తున్నాడు.

ఎగ్జామ్స్ రాశాడు. ఓ మారు స్టేట్స్ వెళ్లాలన్న కోరిక వెలిబుచ్చాడు.

"నాన్నా అక్కడ కూడ మాంద్యం ఏర్పడింది. అక్కడ ప్రాజెక్టులు ఇండియాకు వస్తున్నాయి. తక్కువ పేమెంట్స్‌తో పూర్తిచేసుకుని తీసుకెళుతున్నారు. నా మాటలతో మావాడు మనసు మార్చుకున్నాడు. స్వదేశంలో ఐటీ బాగా వృద్ధిచెందిందని గమనించాడు.

❖ ❖ ❖

పిల్లలు సిటీకి వెళ్లిపోయారు. ఇల్లంతా బావురు మంటోంది. వసారాలో నీరెండ. తుమ్మెద ఝుమ్మం టోంది. నేను, మా ఆవిడ రొటీన్‌గా ఎవరి పనుల్లో వాళ్లం బీజీ అయిపోయాం.

ఆఫీసు పనులతో నేను, వంటిల్లు సామ్రాజ్యంతో ఆమె కుస్తీ పడుతున్నాం. అదనంగా టీవీ, పొరుగు వాళ్లతో ముచ్చట్లు.. జీవితం యాంత్రికంగా గడు స్తోంది. ఎప్పుడూ ఏదో అడ్మినిస్ట్రేటివ్ చికాకు.. మనసు బాగోలేకపోతే పుస్తకాలు, పత్రికలు కాలక్షేపం ఇస్తు న్నాయి. గుండెల్లో భావావేశం ఉబుకుతే పెన్నుకు పని చెబుతున్నాను.

"ఏందీ గీ బతుకు! ఓ గుడి లేదు, గోపురం లేదు. యాత్రల్లేవు. చుట్టాల మార్గమూ లేదు. ఎప్పుడూ చూసినా ఆఫీసు.. ఆఫీసు..!" వంటింట్లోంచి వస్తూ ముఖానికి పట్టిన చెమటను కొంగుతో తుచుకుంటూ చిమచిమలాడింది నా అర్ధాంగి.

"ఔను నిజమే.. ఎవరికి చెప్పుకోను నా పరిస్థితి. అడ్మినిస్ట్రేటివ్ జాబ్ వల్ల తీరిక చిక్కడంలేదు. నేనేం చేయాలి?" సమజాయించడానికి ప్రయత్నించాను.

సంసారపు వృక్షానికి చిక్కి పెనుగులాడుతున్నాను. ఆఫీసుకు బందీనయిపోయాను. బయటపడలేకపోతు న్నాను. నన్ను నేను పోగొట్టుకుంటున్నాను. జీవన కళ తెలియడంలేదు. మనసులో మా ఆవిడ మాటలు తిరుగుతున్నాయి. స్టాఫ్ సరిగా లేదు. పెండింగ్ పేరుకు పోయింది. ఆఫీసంతా అస్తవ్యస్తంగా తయారైంది. పని భారం పెరిగింది. ఇంటికి సంబంధించిన ఏ విషయాలు పట్టించుకోవడం లేదు. కిరాణా సామాన్లు, కాస్మొటిక్స్..

## నారీమణి

ఉదయాన్నే... సింక్‌లోని అంట్ల గిన్నెలు
శుభోదయం చెప్తాయి
నా కరస్పర్శ కోసం, విడిచిన బట్టలు
తహ తహలాడతాయి
చీపురు, బూజుకర్ర
కత్తిపీట, కొబ్బరికోరం
సన్నికల్లు, రుబ్బురోలు
అన్నీ... నా నేస్తాలే!...
మా ఇంట్లోని మనుషులతో కన్నా...
వాటితోనే నాకు అనుబంధం ఎక్కువ
ఎందుకంటే...
సర్దుకుపోవడం, సరిపెట్టుకోవడం
నరనరాల్లో జీర్ణించుకున్న
''నారీమణి''ని నేను!...

- కొప్పుల పద్మావతి

## కవితా పుష్పం

పువ్వు కోస్తే
విలువ
ఒక రోజే
అదే
కొయ్యకుంటే
పదిహేను రోజులు
కవి కవిత
పత్రికల్లో ప్రచురింపబడితే
విలువ అనంతం
పడకపోతే
సున్నాలా శూన్యం

## విరిసీ విరియని మొగ్గ

ముగ్ధత్వంలో
సిగ్గుత్వం
పదహారేళ్ళ పరువానికి
అందమయితే
ఆమె విరిసీ విరియని మొగ్గే!

- యలమర్తి అనూరాధ

## రుతుఘోష

ప్రకృతి మాత పురుడు పోసుకునే వేళ
నేలంతా పరిమళాల గుబాళింపు
వాసంత సమీరం సమీపించిన జాడ

అవని మీద అన్ని నెలవుల్లోని నీరంతా
ఆవిరై ఇగిరి పోయింది
సూర్యుని గ్రీష్మతాపాన్ని తీర్చే మిషతో

పగుళ్ళ నేలను చూసి... మేఘావృతమైన
ఆకసం గుండెలవిసేలా విలపించింది
వర్షదేవత భువికి దిగి ధరణినంతా తడిపేసి
మురిసింది

పూలరెక్కలన్నింటి మీద
ప్రభాతవేళకు ముందే హిమబిందువుల ప్రక్షేచనలు
హేమంతం వెలిగించిన దివ్య కాంతుల సమాహారం

నిండు చూలాల్లా... పాల కంకులు
జున్ను మీగడలు... పాల తరగలు
శరత్జ్యోత్స్నాభిసారికల్లా పట్టు చీరెల భామలు

నిరాశా నిస్పృహల
నిట్టూర్పుల నిడుగాడ్పులు
శిశిరం రాల్చిన శీర్ణపత్రాశ్రమాల కూర్పులు

-రావెల పురుషోత్తమరావు

## వ్యర్థ పలాయనవాదం

ఖరీదైన జీవితాలకు అలవాటుపడి
బస్తీలకు నగరాలకు చేరుకుంటున్నారు
అతి చౌకగా జీవన నౌకను
సాగనంపే పల్లెల్ని చిన్న చూపు చూస్తున్నారు
సేద్యం చేయుటకు జనం
తక్కువైపోతున్నారు
బిగుసుకుపోయే వాతావరణాన్ని
తయారు చేస్తున్నారు.
పచ్చని ప్రాంతాలకు ఎడారులుగా
మలుస్తున్నారు

- సిరి

అన్నీ ఆవిడనే చూసుకుంటోంది. నా జీవన శైలితో విసిగి వేసారింది.

మా ఆవిడ ఈ మధ్య నగలు, ఫర్నిచర్ మోజులో పడిపోయింది. పులిని జూసి నక్క వాతపెట్టుకుంటున్నట్టు.. డబ్బున్నోళ్లతో పోల్చుకుంటే సరిపోతుందా? ఆలోచించొద్దూ.. అంటే వినిపించుకోదు.

"మన టీవీ స్టాండ్ చెడిపోయిందండీ! తొల్లుతుంది. కొత్త టీవీ స్టాండ్ కొందాం" అడిగింది మా ఆవిడ.

"ఈ స్టాండ్కేమయింది. ఓ చిన్న మొల కొడితే సరిపోతుంది గదా! ఈ మాత్రం దానికి నాలుగు వేలు పెట్టి డీలక్స్ స్టాండ్ కొనడం అవసరమా!" అని అంటే చిన్నబుచ్చుకుంది. ఓ వారం రోజులు ముభావంగా ఉంది. ఆ తర్వాత అర్థం చేసుకుంది. అలక వీడింది. నాకుమటుకు ఆడంబరాలంటే ఇష్టముండదు. ఈ ఖర్చులన్నీ దుబారా అనిపిస్తాయి. కళ్లల్లో రోడ్డుమీది బతుకులు.., బురద బతుకులు కదలాడి లగ్జరీ లైఫ్కు దూరంగ ఉండాలని అనిపిస్తూ ఉంటుంది.

మా మధ్యన చిన్న చిన్న గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ముప్పై ఏండ్ల సంసార జీవితంలో అవి మామూలె అనుకున్నాను. అప్పుడప్పుడు ఇవన్నీ ఆలోచిస్తూ ఉంటే జీవితం మీద విరక్తి కలిగేది. మనిషికి రెండుచోట్లనే శాంతి లభిస్తుందేమో..! ఒకటి తల్లి గర్భంలో, చివరగా చితిమీదనేమో! ఏదో తాత్వికత.. ఏదో వేదాంతం..!!

ఆమెలో అనూహ్యమైన మార్పు కనబడసాగింది. దైవచింతన ఎక్కువయింది. గుళ్లు, గోపురాలు.. గంటల కొద్దీ పూజలు, పునస్కారాలు! భక్తిపారశ్యంలో మునిగిపోతోంది. ఏమరంలోనన్నా సన్యాసినియై కలిసిపోతుందా అన్న భయం కలిగేది. బహుశ నేను ఇంటిని పట్టించుకోకపోవడం.. ఎప్పుడూ ఆఫీసు పనుల్లో మునిగిపోవడం కారణమేననిపిస్తుంది.

అప్పుడప్పుడు పిల్లల నుంచి వచ్చే ఫోన్లు కాంతి ఊరటనిచ్చేవి. అమ్మాయి రెగ్యులర్గ ఫోన్ చేసేది. గలగల మాట్లాడేది. అబ్బాయికేమో ఫోనుచేసే విషయంలో అశ్రద్ధ ఎక్కువ. ఏదైనా ముఖ్యమనుకుంటే తప్ప మాట్లాడడు. వాడి ఫోను సంభాషణ ముక్తసరిగా ఉంటుంది. వాడి నుంచి ఫోను వస్తే యోగక్షేమాలు తెలుసుకుంటాడని ఆశించేది. నిరాశే ఎదురయ్యేది.

హాస్టల్లో ఉంచి చదివిస్తే పిల్లలు ఇలాగే తయారవుతారేమో! ఇది తల్లిదండ్రుల తప్పేనేమో! వాళ్లకి బంధాలు, బాంధవ్యాలు తెలుపాల్సిన బాధ్యతని చదువు

వేటలో, చదువు పోటీలో మరిచిపోతున్నామని పిస్తోంది. క్రమశిక్షణ పేరుతో మా అబ్బాయి పట్ల చాల కఠినంగ వ్యవహరించాను. గుండెల్లో మథనం.. అంత ర్మథనం.. ఘర్షణ.. మానసిక సంఘర్షణ జరుగుతోంది.

"చిన్నప్పుడు మా నాన్న చెప్పినట్టు బుద్ధిగా చదువుకోలేక వెనుకబడిపోయాననీ.. ఆఫ్ ద క్యాంపస్ జాబ్ వెతుక్కోవడానికి నానా యాతన పడాల్సి వచ్చిందనీ..!!" మావాడు అప్పుడప్పుడు తన స్నేహితు లతో ఫీలయ్యేవాడట!

నిజమే వాడు ఏడో తరగతిలో చాల ఇబ్బంది పెట్టాడు. వాడికి క్రికెట్ పిచ్చి ఎక్కువ ఉండె! ఎప్పుడు చూసినా బ్యాట్ పట్టుకొని గ్రౌండ్‌లోనే కనబడేవాడు. స్నేహాలు వాడిని చదువుకు దూరం చేశాయి. వాడిని దార్లో పెట్టడానికి ఎంత తిప్పలు పడ్డానో.. ఎన్ని రాత్రులు నిద్రలేకుండా ఆలోచించానో..! ఆ వయసు పిల్లల మనస్తత్వం అలాగే ఉంటుందనీ సహచరులు చెప్పినా మనసులో ఆరాటం, ఆందోళన తగ్గకపోయేది.

నేను ఇప్పటికీ చెబుతూ ఉంటాను "నాన్నా! గతం గురించి చింతించకు. భవిష్యత్ ముందుంది. నిర్దిష్ట మైన, ఉన్నతమైన లక్ష్యం ఏర్పరచుకో. దాని కోసం శ్రమించు. సాధించు. నీ చుట్టూ ఉన్న సమాజానికి, నీ వాళ్లకూ సేవ చేయి" అని. ఆ మాటలు మా అబ్బా యిని బాగా ప్రభావితం చేశాయి.

మంచి కంపెనీలో జాబ్ చేస్తే సాలరీస్ బావుంటా యనీ, సమాజంలో గౌరవముంటుందనీ.. ప్రయత్నాలు కొనసాగిస్తున్నాడు. నేను వాడికి చెప్పాను, "డ్యూటీ పట్ల సిన్సియర్‌గా ఉంటూ ప్రొఫిసియెన్సీతో పాటు హార్డ్‌వర్క్ తోడయితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని."

ఏవేవో ఆలోచనలు ముసురుకుంటున్నాయి. ఇంతలో ట్రింగ్.. ట్రింగ్ మంటూ ఫోను. లిఫ్ట్ చేశాను. ఫోను మావాడి నుంచి.

"నాన్నా ఓ రెప్యూటెడ్ మల్టీనేషనల్ కంపెనీ నుంచి ఇంటర్వ్యూకు కాల్ లెటర్ వచ్చింది. హెడ్డాఫీసు బెంగ ళూరులో, బ్రాంచాఫీసు హైదరాబాద్‌లో ఉన్నాయనీ! రిటన్, ఓరల్, గ్రూప్ డిస్కషన్ ఉంటాయని" చెప్పాడు.

"సరే నానా బాగా ప్రిపేర్ అయి అటెండ్ అవ్వు' చెప్పాను. చిన్నప్పటి నుంచి వాడిని ముద్దుగా 'నానా' అని పిలుస్తూ ఉంటాను. దసరా పండక్కి అపాయింట్ మెంట్ ఆర్డర్‌తోనే వచ్చాడు. వాడి కళ్లల్లో సంతోషం కనబడింది. నా గుండెల్లో ఆనందం ఉప్పొంగింది. చిన్నప్పుడు వాడిని మందలించిన తీరు జ్ఞాపకం వచ్చి కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

"అరేయ్.. ఆ దోస్తులేంది? గమ్యంలేని తిరుగు ల్లేంది? నువ్వెప్పుడు బాగుపడతావురా?" అన్న మాటలు ఇప్పుడు నన్ను వెక్కిరిస్తున్నాయి.

వాడిపుడు కుటుంబం.. జీవితం.. సమాజం.. వ్యవస్థ..మానవ సంబంధాలు.. అంటే ఏమిటో తెలుసు కుంటున్నాడు. ఆలోచిస్తున్నాడు. నాకిపుడు వాడి గురించి దిగులు లేదు. హృదయంలో ప్రశాంతత ఏర్ప డింది. కొడుకు ప్రయోజకుడయ్యాడంటే ఏ తండ్రికైనా అంతకన్నా కావలసిందేముంది. నా జీవితంలో ఎన్నో సవ్వడులు హృదయాన్ని కుదిపాయి.

దగ్గరలోని భద్రకాళి ఆలయం నుంచి రోజూ ఆల పించే ఓ అంధుడి శ్రావ్యమైన వేణుగానం వాయు తరంగాల్లో మిళితమై వీనులకు మృదు మధురంగా సోకి మనసు ఆహ్లాదమవుతుంటే గుండెల నిండా తృప్తిగా ఊపిరి పీల్చుకున్నాను. ■

## కన్నీటి కవిత

**నా** కలంలో
సిరా నిండుకుంది
నా చేతకానితనమో
నా నిరుపేదతనమో గాని
దాన్ని సిరాతో
నింపలేకపోతున్నాను
అందుకే
కన్నీరు పోసి
కవితలు వ్రాస్తున్నాను
చీకటి గుండెల్ని చీల్చి
వెలుగు లోకానికి చేరడానికి

### నీ దగ్గర ఉంటేనూ

అవును చెలి
నీవన్నట్లుగా
నాకు మనసు లేదు
అది
నీ దగ్గర ఉంటేనూ...

**- ఎం.నాగేశ్వరరావు**